తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 27 నవంబర్ 2025 | పేజీలు : 8
Follow :





# నూతన భవనాలు, బిల్డింగ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, నవంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి హుజూర్ నగర్ పట్టణంలో నిర్మాణం చేపట్టిన ఇంటర్, డిగ్రీ కాలేజీ ల నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు, ఇరిగేషన్ శాఖ నూతన కార్యాలయం నిర్మాణ పనులు, ఆర్ అండ్ బి అతిథి గృహ భవనాల పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం ఔటర్ రింగ్ రోడ్డు ప్రారంభోత్సవం, ఆర్ అండ్ బి అతిథిగృహం ఎదుట నూతనంగా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీ.పీ.సీ.సీ రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా, సమ్మెట సుబ్బ రాజు, బొడ్డు గోవిందరావు, గంజి శివ, రాయల వెంకటేశ్వర్లు, భార్గవ్ గౌడ్, కస్తాల దిల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల వేడి..!

## ❑ "ఏకగ్రీవాలు " అయ్యేనా..? ❑ నామినేషన్ల స్వీకరణ షురూ




**బోనకల్ ,నవంబర్ 26 (జనం సాక్షి):** ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో పల్లెలలో ఒక్కసారిగా రాజకీయ వేడి మొదలైంది. బోనకల్ మండల అధికారులు మండల వ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటరు జాబితా ప్రకటించడంతో పాటు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. గురువారం నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు కూడా చేశారు. మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా మొదటి విడత లోనే బోనకల్ మండలం లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఆశావాహులు మద్దతు కోసం ప్రధాన రాజకీయ పార్టీలను ప్రజాప్రతినిధుల్ని ఓటర్లని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ పార్టీల గుర్తులతో ఎన్నికలు జరగకపోయినా ఆయా పార్టీలు ఇచ్చే మద్దతుతోనే ప్రధాన అభ్యర్థులు బరిలోకి దిగను న్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధంగా 42% బీసీలకు కేటాయించని పక్షంలో పార్టీ పరంగా బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయిస్తామని

ఎన్నికల నియమావళిని పటిష్టంగా

# అమలు చేస్తాం

## ఎన్నికల కోడ్ దృష్ట్యా నిరంతరం విస్తృత తనిఖీలు

### కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్




**కొండమల్లేపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి):** సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు నియమని బంధనల మేరకు కొండమల్లేపల్లి మండలంలో ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు, పౌరులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుంది అని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచామని రహదారుల వెంట బెల్టు షాపులు, హెూటల్స్, డాబాల్లో మద్యం అమ్మవద్దు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. మండలంలో అక్రమ మద్యం ఇతర వస్తువులు రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల నియమావళి నిభందనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నామన్నారు. రౌండ్ ది క్లాక్ పెట్రోలింగ్ కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డయల్ 100కు లేదా 8712670226 నంబర్ పై సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్రమ మద్యం సరఫరా అవకుండా పటిష్టమైన ప్రణాళికతో ఎక్సైజ్ శాఖ సమన్వయంతో ముందుకు వెళ్లి అడ్డుకుంటామన్నారు. నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, దృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతాచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నేరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం **మిగతా 2లో**





# పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి)** భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 76 భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ప్రముఖ ఆర్టిస్ట్, కవి ,డా"బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సలికినేని జీవా ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మరియు పాఠశాల విద్యార్థులందరికీ నోట్ బుక్ లు పెన్నులను ఎస్సై ముత్యాల రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు.. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా: బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు.. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, జగన్, జ్యోత్స్న , బుచ్చిరాములు, పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

జరుతుందన్నారు. సమస్యలు సృష్ఠించే ట్రబుల్ మాంగర్స్ ను, రౌడీలను, కేడిలను, సస్పెక్ట్ లను ముందస్తు బైండోవర్ చేస్తామన్నారు. మండలంలో ఉన్న ఆయుధాలను ముందస్తుగా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామని తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదన్నారు. ఎన్నికల ప్రచారంలో అశ్లీల, అసత్య, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదన్నారు. నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్టవిరుద్ధం అని అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కేసులు నమోదైతే భవిష్యత్తులో పౌరులకు ఇబ్బందులు వస్తాయని ఎలాంటి తప్పుడు చర్యలకు పాల్పడొద్దని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. రాగద్వేషాలు, అల్లర్లు సృష్టిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో డబ్బులు, మద్యం, గృహోపకరణాల సామాగ్రి పంపిణీ, ఇతర ప్రలోభాలకు ఓటర్లను మచ్చిక చేసుకునే వాళ్ళపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికలు సజావుగా జరగటానికి పార్టీలు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

# పల్లెల్లో ఎన్నికల వేడి...!

ప్రకటించింది .దీనితో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. వార్డు సభ్యుల స్థానాలు కూడా రిజర్వేషన్ కావడంతో ఆ స్థాయి నాయకులు కూడా పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తూ సమాచారాన్ని తమ అనుచరుల ద్వారా ముఖ్య నేతల చెవిలో వేస్తున్నారు. దీనితో గ్రామాల్లో ఒకసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. మరోవైపు ఎన్నికల అధికార యంత్రాంగం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే ఓ మాట ప్రతీచోటా వినిపిస్తోంది. అదే 'ఏకగ్రీవం'. గతంలోనూ ఈ సంస్కృతి ఉంది. కానీ ప్రస్తుతం మన రాష్ట్రంలో దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్టు కనిపిస్తోంది. అసలు ఏకగ్రీవం ఎందుకు చేయాలి.. చేస్తే లాభం ఏంటీ..? అని అందరికీ అనుమానం రావడం సర్వసాధారణం. ఒకవేళ ఏకగ్రీవం చేస్తే ప్రభుత్వాలు చెప్పినట్టు నిజంగానే నజరానా ఇస్తాయా..? ఒక వేళ చెప్పినట్టు రాకపోతే ఏం చేయాలి..? వస్తే ఆ నిధులను దేనికి ఉపయోగించాలి..? అనే ప్రశ్నలు అందరి మదిని తొలుస్తున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు కేటాయించే కార్యక్రమం మొట్టమొదటి సారి 1960లో రాజస్థాన్ రాష్ట్రం ప్రారంభించింది. ఆ తర్వాత పలు రాష్ట్రాలు దీనిని అమలు చేశాయి. ప్రస్తుతం తెలంగాణ, హరియాణ, గుజరాత్ రాష్ట్రాల్లో దీన్ని అమలు చేస్తున్నారు. అయితే ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలకు ఆయా గ్రామంలో ఉండే జనాభాను బట్టి 5 లక్షల నుంచి 20 లక్షల వరకు నగదు ప్రోత్సాహకంగా ఇస్తారు. ఎకగ్రీవంగా ఎన్నుకుంటే కలిగే ఉపయోగాలు ఏంటనే ప్రశ్న అందరిలోనూ ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే ఈ ఒక్క నజరానే కాకుండా అనేక ఉపయోగాలు ఏకగ్రీవాల ద్వారా పొందవచ్చు. ప్రధానంగా గ్రామంలో ప్రచార హోరు ఉండదు. నగదు, మద్యం పంపిణీ ఉండదు. ఎన్నికల నిర్వహణ ఖర్చు ఉండదు. గుమిగూడే అవసరం ఉండదు. ఏకగ్రీవాల ద్వారా వచ్చిన నిధులపై గ్రామ పౌరులందరికీ సమాచారం ఉంటుంది. వాటి ఖర్చుపై చర్చించి పనులు చేస్తారు. అవినీతి తక్కువ జరిగే ఆస్కారం ఉంటుంది.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, నవంబర్ 26(జనం సాక్షి):** చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ జమల్ అస్త్ర మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతుత్వం హక్కులు విధులను గౌరవించాలి. విద్యార్థులు ఉన్నతమైన చదువులు అభ్యాసించి, భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా: బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్యార్థులు ముందుకు సాగాలని రాజ్యాంగాన్ని గౌరవించి.. రాజ్యాంగ విలువల పై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## మర్రిగూడ మండలంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఐదు క్లస్టర్ల ఏర్పాటు



**మర్రిగూడ, నవంబర్ 26(జనం సాక్షి)** మర్రిగూడ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు ఐదు క్లస్టర్ల ఏర్పాటు చేశారు. గురువారం నుండి శనివారం వరకు నామినేషన్ స్వీకరిస్తారు.

1 .మర్రిగూడ క్లస్టర్
మర్రిగూడ, వట్టిపల్లి, కొండూరు, రాజపేట తండా.
2. యరగండ్లపల్లి క్లస్టర్
యరగండ్లపల్లి,తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి, అజిలాపురం
3. దామెర భీమనపల్లి క్లస్టర్
దామెర భీమనపల్లి, కమ్మగూడెం, లెంకలపల్లి
4. సరంపేట క్లస్టర్ లో..
సరంపేట, మేటి చందాపురం, కొట్టాల
5. శివన్నగూడెం క్లస్టర్ - శివన్నగూడెం, రామ్ రెడ్డి పల్లి, కుదాభక్షిపల్లి, వెంకె పల్లి గ్రామ పంచాయతీల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.

# దేవరకొండ ఏఎస్పి మౌనిక సేవలు చిరస్మరణీయం : నల్గొండ అడిషనల్ ఎస్పి రమేష్

కొండమల్లేపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి): పోలీస్ వృత్తి పట్ల గౌరవం, తన అద్భుత పనితీరు, వ్యక్తిగత ప్రవర్తనతో అందరినీ ఆకట్టుకున్న ఏఎస్పి మౌనిక అదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లగా ఆమె వీడ్కోలు సమావేశాన్ని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విష్ణు షాపింగ్ మాల్, సుమంగళి ఫంక్షన్ హాల్ లో మంగళవారం దేవరకొండ సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఏఎస్పి మౌనిక వీడ్కోలు సమావేశానికి నల్గొండ అడిషనల్ ఎస్పి రమేష్, దేవరకొండ నూతన డిఎస్పి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఎస్పి వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పి రమేష్ మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ లో ఏఎస్పి మౌనిక పోలీస్ వృత్తి పట్ల బాధ్యత, ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలతో అనుసంధానం, మహిళల భద్రత, పెండింగ్ కేసుల పురోగతి, అధిక వడ్డీల నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు, సభలు సమావేశాలపై ఏఎస్పి మౌనిక చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. పోలీస్ వృత్తి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను కాపాడుతూ, దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులను సమన్వయపరుస్తూ ఒక మంచి పోలీస్ ఆఫీసర్ గా పేరు ప్రతిష్టలు పొందారన్నారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండ నూతన డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని బదిలీపై వెళుతున్న ఏఎస్పీ మౌనిక వారు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. మిగతా పోలీసు అధికారులు కూడా ఆమెలా నిబద్ధతతో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందాలన్నారు. అనంతరం ఏఎస్పి మౌనిక మాట్లాడుతూ నా వీడ్కోలు సమావేశానికి వచ్చిన ముఖ్య అతిథులకు, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మేలు చేసినప్పుడే మంచి గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. పోలీసులంటే శాంతి భద్రతల పరిరక్షణతో పాటు



ప్రజలందరితో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఉద్యోగ బాధ్యతను కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ఉద్యోగ బాధ్యతలో తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, డిండి సీఐ బీసన్న, నాంపల్లి సీఐ రాజు, కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ తోపాటు దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎస్ఐలు, ఏఎస్ఐలు, జందార్లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం

# సమగ్ర శాసన చట్టం చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 వెంటనే అమలు చేయాలి
- వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన : హుస్సేన్

**హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 26 (జనంసాక్షి) :** సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు తినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవ సాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని వాగ్దానం చేసి అధికారం లోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి అన్నారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షురాలుగా బంగారు నరసమ్మ ను కార్యదర్శిగా నూకల ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తంగెళ్ల గోపరాజు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీ నరసమ్మ, శాఖమూరి కృష్ణమూర్తి, జింకల రాకేష్, బానోతు చందా, బానోతు సైదమ్మ, బంగారు వెంకమ్మ , ఆవుల మల్లేశ్వరి, నంబి రాములమ్మ, నంబి తిరుపతమ్మ, నూకల వెంకటమ్మ,, జింకల భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు కల్పించకుండా జీవో 46ను తీసుకురావడం దారుణం

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్



**చౌటుప్పల్ నవంబర్ 26 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను విస్మరించి, అధికారంలోకి రాగానే రిజర్వేషన్లు కల్పించ కుండా జీవో 46ను తీసుకురావడం దారుణమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను మోసం చేసిన పార్టీలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఇకనైనా బీసీ ప్రజలు మేల్కొని, రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిన వర్గం వారికి ఓట్లు వేయకుండా, నిస్వార్థంగా పనిచేసే జేఏసీ వ్యక్తులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ శాంతి కుమార్, జిల్లా నాయకులు అశోక్ యాదవ్, రాకేష్, గలయ్య, రవి, కిరణ్ ముధురాజ్, అశోక్, జావేద్, సర్వైల్ శ్రీనివాస్, చిన్నం బాలరాజ్, సురేష్, నరేందర్, స్వామి, సాయి కుమార్, నాగరాజు, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఏఇగా మహేంద్ర బాబు

# బాధ్యతలు స్వీకరణ

**కల్లూరు నవంబర్ 26 (జనంసాక్షి)** కల్లూరు పట్టణంలో గల విద్యుత్ సబ్స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ గా కందిమల్ల మహేంద్ర బాబు బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో ఏ ఈ గా పనిచేస్తూ బదిలీపై కల్లూరు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఏ ఈ పి వెంకట్ ఏడిగా ప్రమోషన్ రావడంతో వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ ఈ కి విద్యుత్ సబ్స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు . ప్రస్తుతం ఏ ఈ గా బాధ్యతలు చేపట్టిన మహేంద్ర బాబు కల్లూరు మండలం చెన్నూరు గ్రామం నివాసి కావటం విశేషం.

## నూతన వధువును ఆశీర్వదించిన మంత్రి ,ఎంపీ



**కూసుమంచి, (జనం సాక్షి):** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ అంతోటి రాము-సరిత దంపతుల ప్రధమ కుమార్తె మేఘన జాయ్స్ ప్రధానం కార్యక్రమం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎం,పీ రామసాయం రఘురాం రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు .అలాగే పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ,మాజీ సర్పంచ్ బజ్జూరి వెంకటరెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఆఫీసుద్దీన్, రమేష్ రెడ్డి, భానోత్ శ్రీను ,అంతోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు

### నివాళులర్పిస్తున్న డివిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్



**పెన్ పహాడ్, నవంబర్ 26 (జనం సాక్షి ) :** భారత రాజ్యాంగ 76వ దినోత్సవ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ విశిష్టతను గుర్తుచేస్తూ ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు గూడపూరి శ్రీనివాస్,రిటైర్డ్ హెచ్ఎం ఒగ్గు జనార్ధన్,సింగిల్ విండో డైరెక్టర్ గూడ పూరి రవి,గద్దల వెంకన్న, నందిపాటి పెరమయ్య,ఒగ్గు వెంకన్న, ఒగ్గు ప్రవీణ్,మచ్చ నాగరాజు,పల్లెపంగి సూరి తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ దత్త చేస్తున్న పాదయాత్రకి సంఘీభావం తెలిపిన యువనాయకులు బచ్చు అవినాష్




**ఖమ్మం, నవంబర్ 26 (జనం సాక్షి)** నకిరికేల్ చేరుకున్న పాదయాత్ర పదివేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్రలో భాగంగా దాదాపు 85 కిలోమీటర్ల నడిచి బుధవారం నకిరికేల్ మండలం కు చేసు కున్న సందర్భంగా బచ్చు ఫౌండేషన్ అధినేత బచ్చు అవినాష్ సంఘీభావం తెలిపారు. నకిరేకల్ మండలం విద్యార్థులు రాకేష్ దత్త కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాకేష్ దత్త మాట్లాడుతూ బచ్చు అవినాష్ కు సంఘీభావం తెలిపినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు అని సీఎం రేవంత్ రెడ్డి త్వరగా స్పందించి పాదయాత్ర హైదరాబాద్ చేరుకునే లోపు " ఫీజు రీయింబర్స్మెంట్" విడుదల చేయాలని అయన కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనే శ్రీశ్రీ , బీసీ విద్యార్థి సంఘం నాయకులు ముదిగొండ పవన్ , జక్కుల రాజేష్ యువత పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి : ఎస్ఐ హరిత



**కల్లూరు నవంబర్ 26(జనంసాక్షి)** కల్లూరు మండలంలో మూడో విడత డిసెంబర్ 17వ తారీఖున గ్రామాల్లోజరిగే స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికలుప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కల్లూరుఎస్ఐ దుద్దుకూరి హరిత కోరారు.కల్లూరు మండలం పేరువంచ, ఎర్రబోయినపల్లి ,లింగాల గ్రామాల్లో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పలు రాజకీయ పార్టీల నాయకులతో ఆయా పంచాయతీల కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా రాజకీయ పార్టీలను,, కులమతాలను కించపరిచేలా ఎవరు కూడా పోస్టులు పెట్టకూడదనీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళికి లోబడే అందరూ ప్రవర్తించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**చంద్రుగొండ,నవంబర్ 26( జనంసాక్షి ):** చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రతిభా పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సాధించిన విశేషాలను తెలియజేస్తూ భారత రాజ్యాంగం రూపకల్పన జరిగిన విధానాన్ని తెలిపారు. భారతదేశం విభిన్న సంస్కృతులను మతాలను కలిగి ఉన్న దేశంలో భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి కొనగండ్ల వెంకటరెడ్డి బోజ్యానాయక్ వారాధి సత్యనారాయణ చాపల మడుగు వెంకటేశ్వర్లు బుంగ శ్రీను కడియాల పుల్లయ్య, పాఠశాల కరస్పాండెంట్ ఖాజా హుస్సేన్, మైనారిటీ నాయకులు యాకూబలి గ్రామస్తులు పాల్గొన్నారు.





# రాజ్యాంగమే మనకు రక్షణ కవచం

**మద్రిగూడ, నవంబర్ 26 (జనంసాక్షి)**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు దళిత రత్నం అవార్డు గ్రహీత నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు భారత రాజ్యాంగం ఒక చారిత్రక పత్రంగా మాత్రమే కాక మన దేశానికి జీవననాడిగా నిలిచిందని సత్యాన్ని గుర్తించాలి ప్రభుత్వాలు తమ పాలనలో న్యాయం స్వేచ్ఛ సమానత్వం అనే పీటికలోని ప్రధాన సూత్రాలకు కట్టుబడి ఉంటేనే రాజ్యాంగం సార్థకమవుతుంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న ఆదర్శవంతమైన భారత దేశం. రూపుదిద్దుకోవడానికి ప్రభుత్వాలు మరియు పౌరులు ఇద్దరు రాజ్యాంగానికి స్ఫూర్తికి కట్టుబడి ఉండాలి రాజ్యాంగం మనకు నిజమైన దైవం అని ఆదర్శమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్రిగూడ మాజీ సర్పంచ్ నల్లయాదయ్య,కొలుకులపల్లి యాదయ్య,మాజీ ఎంపిటిసి గ్యారగోపాల్,చెరుకు శ్రీరామ్ గౌడ్, షర్ఫుద్దీన్ యూసఫ్,భాను తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ మృతికి కారకులపై , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- అమాయకమైన దళితులను చంపి డబ్బు ఆశ చూపి తప్పించుకోవడం బాధాకరం
- రిటైర్డ్ హైకోర్టు జడ్జితో రాజేష్ మృతి పై విచారణ జరపాలి
- పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ





**కోదాడ,(జనంసాక్షి):**
దళిత యువకుడు రాజేష్ మాదిగ మృతికి కారకులైన వారిపై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ నాలుగు రోజులపాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ,డిఎస్పీ లపై కేసు నమోదు చేయాలన్నారు. అమాయక దళితులను చంపి, కేవలం డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి నిందితులను తప్పించేందుకు డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చారని అన్నారు. మా దళితుల ప్రాణాల విలువ కేవలం ఎనిమిది లక్షలు, ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంతో లెక్క కట్టారని జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన, ప్రాణాలకు విలువ లేదనిపిస్తుంది అన్నారు. వర్గీకరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ అంటే తమకు గౌరవం ఉందని కానీ ఆయన సతీమణి శాసన సభ్యురాలు బాధితులకు అండగా నిలవకుండా నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర డీజీపీని కలిసి రాజేష్ మృతి పై నివేదికను అందిస్తామని తెలిపారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, బిజెపి పార్టీ జిల్లా కో కన్వీనర్ జల్లా జనార్ధన్ రావు, చెరుకుపల్లి శ్రీకాంత్, పగిడిపల్లి ప్రేమ్, ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, కుడుముల శీను, కాంపాటి ఉపేందర్ కుడుముల రాజు, సోమపంగు సురేష్, పిడమర్తి మధు, రాయల గోపి, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, మల్లెపంగు సూరి, పందింటి నవీన్ కుమార్, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, ఇంజమూరి మల్లయ్య, మొలుగూరి రాజు, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు ఏడుకొండలు, కాంపాటి శివాజీ, అమరబోయిన కనకారావు, కర్ల శివ, ఏర్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించాలి కోరుతూ

## ప్రధానమంత్రికి మెమోరాండం సమర్పణ..

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
టెట్ నుండి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించాలని కోరుతూ బుధవారం ప్రధానమంత్రికి మెయిల్ ద్వారా మెమోరాండం సమర్పించినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 23, 2010 కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ తప్పని సరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుండి పార్లమెంట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 ను సవరించడం ద్వారా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నవంబర్ 26 న భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెమోరాండంలు సమర్పించాలని (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) పిలుపులో భాగంగా నేరేడుచర్ల యుటిఎఫ్ కార్యాలయం నుండి భారత ప్రధాన మంత్రి కి మెయిల్ ద్వారా మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె బాల, సైదిరెడ్డి, జిల్లా కార్యదర్శి, ఎన్ సాంబయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఆర్. శ్రీనయ్య, నేరేడుచర్ల మండల మండల శాఖ ప్రధాన కార్యదర్శి అక్కయ్య బాబు,గరిడేపల్లి మండల అధ్యక్షులు డి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి. వెంకట్ రెడ్డి,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఆర్ రవీందర్, సీనియర్ నాయకులు కే. వెంకటేశ్వరరావు, సిహెచ్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.





# చలకుర్తి గ్రామం నుంచి 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**హాలియా, నవంబర్ 26 జనంసాక్షి:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దవుర మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలతో చర్చించారు.సమావేశం అనంతరం పెద్దవురా మండలం చలకుర్తి గ్రామానికి చెందిన చల్ల అంజి రెడ్డితో పాటు సుమారు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కొత్త కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి, అబ్బాస్, పొదిల్ల శ్రీను, కొట్టే బాలయ్య, మెండే సైదులు, శ్రీకర్ నాయక్ తదితర మండల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**భువనగిరి, నవంబర్ 26(జనంసాక్షి)**
భువనగిరి మండలం లోని అనంతారం గ్రామంలో మాజీ వార్డు సభ్యులు పల్లెపాటి నాగరాణి, రాజలింగం, వెంట మరియు 10మంది ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షతులై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఫకీరు కొండల్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్, సల్ల పాండు, మంద శివ ,నిరుడు శేఖర్,రాంబాబు శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి ఆరు పంచాయతీలలో నామినేషన్లు స్వీకరిస్తున్నాం

**ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**పినపాక, నవంబర్ 26 (జనంసాక్షి):** నేటి నుండి సర్పంచ్, వార్డు మెంబర్లకు పినపాక మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీ లలో నామినేషన్లు స్వీకరిస్తున్నా మని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడారు. 23 గ్రామపంచాయతీలకు 6 గ్రామపంచాయతీల వద్ద నామినేషన్లు స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. పినపాక, సీతంపేట, బయ్యారం, జానంపేట, దుగినే పల్లి, జగ్గారం పంచాయతీల వద్ద ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలియజేశారు.

# నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ నిరసన

**జీవో కాపీలు దగ్ధం చేసిన అఖిలపక్ష ట్రేడ్ యూనియన్**




**బూర్గంపహాడ్ నవంబర్ 26 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి కర్మాగారంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఐటిసి పిఎస్పీడీ ప్రధాన గేటు ముందు జీవో కాపీలను తగల పెడుతూ నిరసన తెలియజేశారు. అనంతరం కార్మికులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలను ఖండించాలని, ఇటీవల తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వలన కార్మికులు నష్టపోతారని, దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా బుధవారం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగానే బుధవారం ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాల వలన ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 10 నుంచి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కోల్పోతారన్నారు. ట్రేడ్ యూనియన్లకు ఎటువంటి హక్కులు లేకుండా కార్పొరేట్ కు పెద్దపీట వేస్తూ కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వ చట్టాలు తీసుకొస్తుందన్నారు. ఈ చట్టాలను వెంటనే రద్దు పరుస్తూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు సాని కొమ్ము శంకర్ రెడ్డి, సింగమనేని ప్రసాద్, వెంకటేశ్వర్లు, జీవన్ రెడ్డి, షేక్ అబ్దుల్ సలీం, కాంట్రాక్ట్ కార్మిక నాయకులు పాషా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టాలి

**నల్గొండ అడిషనల్ ఎస్పి రమేష్**



**కొండమల్లేపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి):** ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టాలని నల్గొండ అడిషనల్ ఎస్పి రమేష్ పోలీస్ అధికారులకు సూచించారు. దేవరకొండ ఏఎస్పీ మౌనిక బదిలీపై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లగా ఆమె స్థానంలో హైదరాబాద్ మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపిగా పనిచేస్తూ దేవరకొండ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావును నల్గొండ అడిషనల్ ఎస్పి రమేష్ అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అంటే చాలా బాధ్యతతో ఉండాలని సమయంతో సంబంధం లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ కొరకై చాలా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్ వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పెండింగులో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతతో పని చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను, మూఢ నమ్మకాలను అరికట్టడంలో భాగంగా పాఠశాలలు, కాలేజీలు, గ్రామాల్లో కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి కేసులో పురోగతి సాధించాలని సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లను సందర్శించి అక్కడ వారి పనితీరును, కేసుల పురోగతిని పరిశీలించాలన్నారు. స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని అడిషనల్ ఎస్పి రమేష్ సూచించారు.



## త్రివేణిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ఖమ్మం, (జనంసాక్షి):** త్రివేణి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారని, ఇది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26 న మన దేశంలో జరుపు కుంటారన్నారు. నవంబర్ 26, 1949న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని చెప్పారు. ఇది 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారు. 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది, ఇది 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2015 నవంబర్ 19న ఈ ఉత్సవాలను నిర్వహించాలని భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించింది నవంబర్ 26వ తేదీ పౌరుల్లో రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకు ప్రతి ఏటా 'రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాటలు ఆటలతో అలరించారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం అభినందనీయం




**కోదాడ ,( జనంసాక్షి):** ప్రపంచ క్రీడా చరిత్రలో మన దేశ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధిస్తూ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేస్తున్నారని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కోదాడ లో సిసి రెడ్డి విద్యా నిలయం సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.. క్రీడలు శారీరిక మానసిక వికాసం తోపాటు నాయకత్వ లక్షణాలను అలవరుస్తాయని పేర్కొన్నారు. కోదాడ పరిసర ప్రాంత విద్యారంగంలో ఈ పాఠశాలకు సముచిత చరిత్ర ఉందని పేర్కొన్నారు ఇక్కడ చదువుకున్న వందలాది మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో సేవలందిస్తున్నారని కొనియాడారు. విద్యతోపాటు నైతిక విలువలు దేశభక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. జూబ్లీ వేడుకలు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సబికులను అలరించాయి. ఈ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా విద్యాశాఖ కార్యాలయం పై వచ్చిన ఆరోపణలలో అవాస్తవం జిల్లా ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఖండన



**భువనగిరి,నవంబర్ 26 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ కార్యాలయంపై ఇటీవల వచ్చిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఖండించింది.ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయని,ప్రైవేట్ పాఠశాల పై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు బండి రాజుల శంకర్, పగిడాల జలంధర్ రెడ్డి, అచ్చయ్య గౌడ్, మిర్యాల దుర్గాప్రసాద్, ఐలేని రాంరెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రఘురామిరెడ్డి కి వినతి పత్రం

- రైల్వే అండర్ బ్రిడ్జి లేక గ్రామస్తుల అవస్థలు
- సానుకూలంగా స్పందించిన ఎంపీ

**బోనకల్ ,నవంబర్ 26 ( జనంసాక్షి ):**
ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసి గోవిందాపురంలో రైల్వే ఆర్ యు బి బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు రవాణా వ్యవస్థ చాలా ఇబ్బంది పడుతుందని ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని ఎంపీరఘురాం రెడ్డి కి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా గోవిందపురం గ్రామస్తులు విన్నవించడం జరిగినది. సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే అధికారులతో మాట్లాడి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు , మండల నాయకులు భాగం నాగేశ్వరరావు ,మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, గండమాల రాయప్ప, భాగం రాధాకృష్ణమూర్తి, షేక్ యాసిన్ తదితరులు వారు పాల్గొన్నారు.



## మధిరలో పర్యటించిన మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి

**మధిర, నవంబర్ 26(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మధిర లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా రెడ్డి గార్డెన్లో జరిగిన జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు.అనంతరం ఎస్సీ కాలనీ నందు పూర్ణకంటి విజయరాణి కుమారుడు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం యన్నం కోటేశ్వరరావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పొంగులేటి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు,ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి,దేవిశెట్టి రంగారావు,కటికల సీతారాంరెడ్డి,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,ఎర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణరెడ్డి, చావలి రామరాజు, శీలం వీర వెంకటరెడ్డి మొగిలి అప్పారావు, ఐలూరి జనార్ధన్ రెడ్డి, బానోతు రమణ, బండి వెంకటేశ్వర్లు, సోమా రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, చిలకా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేసే అభ్యర్థులు నిబంధనలు అతిక్రమించ కూడదు ఎస్సై కే రాజీవ్ రెడ్డి

**కనగల్, నవంబర్ 26 (జనంసాక్షి)**
గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించకూడదని ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలిపారు. నేటి నుంచి మొదలయ్యే సర్పంచ్ తో పాటు, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నామినేషన్ కేంద్రముకు వెళ్లే సమయమున అభ్యర్థితో పాటు ఇద్దరు మాత్రమే వెళ్లాలని, ర్యాలీలు, డీజే సౌండ్ తో వెళ్లాలనుకునే అభ్యర్థులు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలని కోరారు, కేంద్రానికి వంద మీటర్ల దూరంలోని తమ మద్దతుదారులను ఉంచి వెళ్లాలని సూచించారు. సౌండ్ బాక్స్ పర్మిషన్ కోసం ఆర్డీవో గారిని అనుమతి కోరాలని అనుమతి లేని వాహనాలను ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలియజేశారు.




## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

ఖమ్మం, (జనంసాక్షి):
స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ .గృహనిర్మాణ .సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామ పంచాయతీ కార్యకర్తలు, నాయకులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. జరగబోయే స్థానిక ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకొని పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి స్వాధీనం



**ఖమ్మం రూరల్, నవంబర్ 26:(జనం సాక్షి)**
ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురం రెవెన్యూ గ్రామంలో నాయుడుపేట బైపాస్ రోడ్డు నందు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేటలోని సర్వే నెంబర్ 136 లో గతంలో భూమిలేని నిరుపేదలకు సాగు చేసుకునేందుకు పట్టాలు ఇచ్చారు. నేటి వరకు ఆ భూమిలో ఎలాంటి సాగు చేయడం లేదు. దీంతో రెవెన్యూ అధికారులు రెండెకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ పెళ్లి రాంప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు సరిపడా భూమి లేదని ఇప్పుడు స్వాధీనం చేసుకున్న భూమిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. భూమి స్వాధీనం చేసుకునే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్ఐలు ప్రసాద్, క్రాంతి కుమార్ ఎస్సై లు రాజారామ్,రాయుడు, జీపీఓలు కోటేశ్వరరావు, వీరబాబు కొండలరావు, సైదులు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు నేరేడుచర్ల క్రీడాకారుడు వరాల వరుణ్ ఎంపిక

**నేరేడుచర్ల( జనంసాక్షి )**



జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నేరేడుచర్లకు చెందిన వరాల వరుణ్ ఎంపికయ్యారు. హైదరాబాదులో జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో ఆయనను ఎంపిక చేసినట్లు తెలియజేశారు.ఈ నెల 27 నుండి 30 వరకు హర్యానా లో జరగనున్న 35వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణా రాష్ట్ర జట్టు తరుపున వరుణ్ ప్రతినిధ్యం వహించనున్నారు.ఈ క్రీడాకారుడి కి సహకరించి ప్రోత్సహించి అవకాశం కల్పించిన సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి , నామా నరసింహా రావు కు నేరేడుచర్ల మండల, కబడ్డీ అసోసియేషన్ తరుపున ధన్యవాదములు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, కార్యదర్శి, సైదులు, మరియు తల్లిదండ్రులు వరాల సైదులు, కిరణ్మయి ఉన్నారు .




## ఏఐపీకేఎంఎస్ నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గంట శ్రీనివాసరావు తిమ్మిడి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈ మేరకు ఖమ్మంలో జరిగిన ఎన్నిక జరిగింది. సంఘం బలోపేతానికి శక్తివంతన లేకుండా కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## పర్వతరావు చెరువు తూము తెరిపించి వాడుకలో తేవాలి



దేవరకొండ పర్వత రావు చెరువు తూము కు మరమ్మత్తులు చేసి చెరువు ఆనకట్ట కింది రైతులకు నీరు వదలాలని ఇరిగేషన్ శాఖ డిఈ కి స్థానిక రైతులు డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల వరకు చెరువులో నీళ్లు లేకపోవడంతో మొదటి తూము తలుపులు తెరుచుకోవడం లేదని, గతంలోనే సొంత నిధులతో ఎయిర్ పైపులతో కొంత పంట నష్టపోయినప్పటికీ కొంత పంట పండించుకోగలిగామని తెలిపారు. వెంటనే తూముకు మరమ్మతులు చేసి తెరిపించి, కాలువను శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

**జనం సాక్షి , దేవరకొండ**



## టీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ నందు అవగాహన కార్యక్రమం

ఖమ్మం, నవంబర్ 26 (జనంసాక్షి)
ఖమ్మం జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వేల్పుల విజేత ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం టేకులపల్లి టీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ నందు అవగాహన కార్యక్రమం జిల్లా మహిళా సాధికారత కేంద్రం డి ఎం సి ఎస్ డి. సమీన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టాల గురించి వివరించారు. పిల్లలకు బాల్యవివాహాలు, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు గురించి వివరించారు అలాగే చట్ట పరంగా పడే శిక్షల, బాల కార్మికులు, ఇంటర్నెట్ అబ్యూస్ ,చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రగ్ అబ్యూస్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181,జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ 112, అత్యవసర వైద్య హెల్ప్ లైన్ నెంబర్ 108, సైబర్ నేరాలు హెల్ప్ లైన్ నెంబర్ 1930 పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఎల్ కె. సతీష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# దేవరకొండ డివిజన్ టీఎస్ఎస్పిడిసిఎల్ డిఈగా బాల్య నాయక్

**కొండమల్లేపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి):** దేవరకొండ డివిజన్ టిఎస్ఎస్పిడిసిఎల్ డిఈగా పనిచేస్తున్న విద్యాసాగర్ ఆకస్మికంగా బదిలీపై సైఫాబాద్ డివిజన్ వెళ్లారు. ఆయన స్థానంలో నల్గొండ రూరల్ ఏడిఈగా పనిచేస్తున్న బాల్య నాయక్ ప్రమోషన్ తో దేవరకొండ డిఈగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్లిన డిఈ విద్యాసాగర్ వారి విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. నూతన డిఈగా వచ్చిన బాల్య నాయక్ కు ఏడిఈ సైదులు సాగర్ రెడ్డి, జేఎల్ఎంలు, ఏఎల్ఎంలు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్స్ సాదర స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన డీఈగా బాధ్యతలు స్వీకరించిన బాల్య నాయక్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. విద్యుత్ అధికారుల సమిష్టి కృషితో విద్యుత్ శాఖను మరింత బలోపేతం చేస్తామన్నారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల విద్యుత్ అధికారులు తమ వృత్తికి న్యాయం చేస్తూ, సమయపాలన పాటిస్తూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు నిర్లక్ష్యం వీడి బాధ్యతతో పని చేయాలని ఈ సందర్భంగా నూతన డిఈ సూచించారు.






## కార్మిక కోడ్లను రద్దు చేయాలని నిరసన

**చౌటుప్పల్ నవంబర్ 26(జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21, 2025 నుంచి ఏకపక్షంగా అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ అధ్యక్షుడు రమేష్ తెలిపారు మాట్లాడుతూ ఈ సంస్కరణలు యజమానులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, సమాన పనికి సమాన వేతనం,సామాజిక భద్రత, శాశ్వత ఉద్యోగాల స్థిరత్వాన్ని దెబ్బతీసి, కొత్త రకం బానిసత్వానికి దారితీస్తాయని అన్నారు. కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, గణేష్, సోమశేఖర్, లత, ధనలక్ష్మి, అరుణ, రామకృష్ణ, రాము నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ అమలు దినోత్సవం..

**కనగల్, నవంబర్ 26 (జనంసాక్షి)**
ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినాన్ని బుధవారం మండల కేంద్రంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగం అమలు తీరు, వాటి ఫలితాలను నాయకులు వివరించారు. అనంతరం బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలుపరి ఎన్నికలలోకి వెళ్లాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు పుల్లెముల పరమేష్ మండల అధ్యక్షులు బాలరాజు, ప్రవీణ్, విజయ్, శంకర్, కొండ లు, సుధాకర్, లింగయ్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.






## శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి

## డాక్టర్ కె.రంగారెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి ( జనంసాక్షి):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుండి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శనను బుధవారం నిర్వహించారు.అనంతరం ఆ సంఘ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అధ్యక్షతన జరిగిన సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.రంగారెడ్డి, పిడిఎస్ యు జాతీయ నాయకులు పి.మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపోయిన కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్ యు అని అన్నారు. ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పిడిఎస్ యు లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు.గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యకై అలుపెరుగని పోరు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా తమ సంఘం నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్, జిల్లా నాయకులు రాకేష్, సాయి, వినయ్, నవీన్, పవన్, శ్రీధర్ అఖిల్, రాము, లెనిన్ , విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట,నవంబర్ 26 (జనంసాక్షి):**
మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన జర్నలిస్టు ముత్యాల రమేష్ వివాహం బుధవారం స్థానిక దుర్గయ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, సల్ల సత్యప్రకాష్, ఆవుల పర్వతాలు, రామ్ శివకుమార్, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, నోముల మల్లేష్, నోముల వంశీ, నోముల నరసింహ, నోముల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.





## భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన

### కరెస్పాండెంట్ ఆనంద్ రెడ్డి

**కొండమల్లేపల్లి, నవంబర్ 26 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం, అసెంబ్లీ వ్యవస్థను పరిచయం చేయడమే లక్ష్యంగా స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్ట్ పాత్రలను పోషించి అసెంబ్లీ నడిపించారు. విద్యార్థులు అసెంబ్లీలో నిరుద్యోగిత, రహదారుల అభివృద్ధి, వ్యవసాయ, విద్యా, ఆర్థిక వ్యవస్థ, క్రమశిక్షణ, దేశ అభివృద్ధికి అవసరమైన భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యం, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించాలనే ప్రయత్నం అని కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఈ మాక్ అసెంబ్లీ విద్యార్థుల్లో సంభాషణ నైపుణ్యం నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించడం మాత్రమే కాకుండా నిజాయితీ, బాధ్యత రాజ్యాంగ విలువలకు గౌరవం వంటి లక్షణాలను కూడా నేర్పుతుందన్నారు. ఇటువంటి వేదికలు యువతను బాధ్యతగల భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకతీతంగా ప్రత్యక్ష అభ్యాసాన్ని అందించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారని పేర్కొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### విద్యార్థులచే మాక్ పార్లమెంట్ ప్రదర్శన

**హుజూర్ నగర్ నవంబర్ 26 (జనంసాక్షి):**
పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా బేగం తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు మాక్ పార్లమెంట్ ప్రదర్శన నిర్వహించారు. భారత రాజ్యాంగ గొప్పతనం, పునాది విలువలు, హక్కులు కర్తవ్యాలపై చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, నస్రీన్ షబానా, జయ, నాగ జ్యోతి, సునీత, పావని, రవళి, నస్రత్ రత్నకుమారి, ఉమ, జకీయ, పుష్పరాణి, మృదుల, స్వాతి, భవాని, ఉష, కళ్యాణి, స్వప్న, నసీమ, నజీమ సాబెర, సబీహ, ఉషాలక్ష్మి, వసంత,, ఫర్హత్, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య డిమాండ్




భువనగిరి, నవంబర్ 26(జనం సాక్షి)
కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య డిమాండ్ చేశారు. జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్,సంయుక్త కిసాన్ మోర్చా ఆల్ ఇండియా కమిటిలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రోజున జిల్లా కేంద్రం భువనగిరి ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నవంబర్ 26, 1949 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగించే పద్ధతి నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తూ నేడు రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగా దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చారని వాటి అమలు కోసం నవంబర్ 21 న నోటిఫికేషన్ విడుదల చేశారని వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రైతాంగాన్ని మోసంచేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చారని దానికి వ్యతిరేకంగా 750 మంది రైతులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడితే దిగొచ్చిన నరేంద్ర మోడీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి నేటికి అమలు చేయకుండా దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. మరో పోరాటానికి రైతాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మరో వైపు నూతన లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశ కార్మిక వర్గాన్ని అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచుతూ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును,సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసి లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.300 లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమలను యాజమాన్యాలు ఏవిధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసివేసే అధికారం యాజమాన్యాలకు కట్టబెట్టారని, పరిశ్రమలలో పర్యవేక్షణ చేసే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ ను తొలగించి వారి స్థానంలో ఫెసిలిటేటర్ ను తీసుకువచ్చారని మరో వైపు పరిశ్రమలలో సంవత్సరాల తరబడి పనిచేసే వారినీ పర్మినెంట్ చేసే విధానం ఎత్తివేశారని వారి స్థానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయ్ నీ తీసుకువచ్చి కార్మికులకు పని భద్ర లేకుండా చేశారని విమర్శించారు.కార్మిక హక్కులను కాపాడడం కోసం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కార్మికులు ,ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బొల్లు యాదగిరి,కొండమడుగు నరసింహ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణా రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి, జిఎంపిఎ్స జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,%ణ్ఖీ×% జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, అవాజ్ జిల్లా కార్యదర్శి యంఎ ఎక్బాల్, NP RD జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, ప్రజా సంఘాల నాయకులు గుంటొజు శ్రీనివాస చారి, దాసరి పాండు,యండి పాషా, సిరిపంగి స్వామి, గంగదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేష్,రాచకొండ రాములమ్మ, గోసిక కర్నాకర్,పైళ్ళ గణపతి రెడ్డి, బల్గురి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది పీడిత ప్రజల ఆశయాల ప్రతిబింబం

## జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ ర్యాలీ

## భారత రాజ్యాంగం దేశ వ్యవస్థ నడవడికకు మూలం









**భువనగిరి, నవంబర్ 26 (జనంసాక్షి):**
భారత రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనాల రూపకల్పన మాత్రమే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాల ప్రతిబింబం.. ఈ దేశ వ్యవస్థ నడవడికకే మూలం అని అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రం లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ ర్యాలీ ని నిర్వహించి అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచ దేశాలే కీర్తించే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని వెయ్యేండ్ల ముందుచూపుతో అన్ని అంశాలను జోడించి మనకు అందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి, రాజ్యాంగ రచనలో తోడ్పాటును అందించిన మహనీయులకు సలాం చేస్తూ రాజ్యాంగం ఆమోదించబడ్డ ఈరోజును పురస్కరించుకుని రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సాంఘీక సమానత్వమే రాజ్యాంగం యొక్క ఆశయమని వాటిని నెరవేర్చడం, రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడం పాలకుల కర్తవ్యమని అందుకు ఇకనైనా రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ర్యాలీ లోగ్రంధాలయ చైర్మన్ ఎండీ ఆవేజ్ చిస్తీ,మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు, బట్టు రామచంద్రయ్య,బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్,బర్రె సుదర్శన్ ,బండారు రవివర్ధన్, ఇటుకల దేవేందర్ మాదిగ ,కనుకుంట్ల రమేష్ కోటి, కర్తల శ్రీనివాస్, పడిగల ప్రదీప్,చిలువేరు రమేష్, దర్గాయి గణేష్ ,నల్ల కృష్ణ ఈరపక నర్సింహ, ఎండీ ఇమ్రాన్,సిర్పంగా సుభాష్ దిరవత్ రాజేష్ నాయక్,,బర్రె ప్రమీల ,బర్రె నరేష్ ,ముత్యాల జలందర్ ,ఎండీ అతహర్ నగరం శంకర్ ,సిర్పంగా శివలింగం ,కొల్లూరి రాజు,దుబ్బ రామకృష్ణ ,గ్యాస్ చిన్న, బర్రె నగేష్,బొడ్డు కృష్ణ, మెడి కొటేష్, ఎండీ లయిక్ అహ్మద్, బాణోత్ వెంకట్ నాయక్, సున్నం లక్ష్మినారాయణ ,బండారు జహంగీర్,నల్ల కృష్ణ,దండు నరేష్ ,శోభన్ బాబు , బొంతల నర్సింహ లు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం మనకు గొప్ప వరం





**కోదాడ (జనంసాక్షి):**
కోదాడ కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని స్వీకరించినందుకు గుర్తుగా ఈరోజు సంవిధాన్ దివస్ కార్యక్రమం జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగంఅని, అందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో హక్కులు అనుభవిస్తూ జీవించడానికి దోహద పడిందని, మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని సవరణ చేసుకోవడానికి కూడా ఇందులో అవకాశం కల్పించడం విశేషమని అన్నారు. ఈ రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, దోపిడీ నుంచి రక్షణ కలిగిస్తూ మత స్వేచ్ఛని ఇస్తుందని అన్నారు. తదనంతరం రాజ్యాంగం లోని ప్రవేశిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో**

**భారత రాజ్యాంగం ఏర్పడడం వలన**
దేశంలో దాని యొక్క ఫలాలు నిమ్న వర్గాలకు అందుతున్నాయి. ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింత బాబు మాదిగ పేర్కొన్నారు.కోదాడ పట్టణం బొడ్రాయి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం ఏర్పడిన విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 26 (జనం సాక్షి):**
పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శోభారాణి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఎంఫీవో ఎం.డి మజీద్, సూపరింటెండెంట్ ఏ. సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.







# నిరాడంబరంగా వర్తక సంఘం ప్రమాణస్వీకారం

**ఖమ్మం (జనంసాక్షి) :**
చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులుగా కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ గ"ప్రధాన కార్యదర్శిగా శ్రీ సోమ నరసింహారావు (జీవై నరేష్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఉపాధ్యక్షులుగా బత్తిని నరసింహారావు( బి ఎన్ ) సహాయ కార్యదర్శిగా శ్వాదె రమేష్(రవి) పదవీ బాధ్యత స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు కొప్పు నరేష్ కుమార్ మాజీ ప్రధాన కార్యదర్శులు మెంతుల శ్రీశైలం, గుర్రం ఉమామహేశ్వర రావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, అన్ని శాఖల అధ్యక్ష,కార్యదర్శులు జనరల్ కార్యవర్గ సభ్యులు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**మర్రిగూడ, నవంబర్ 26 (జనంసాక్షి)**
టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల మహా సభ బుధవారం మర్రిగూడ మండల కేంద్రం లో ఎంజెఆర్ బిఈడి కాలేజీలో మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య కార్యదర్శి నివేదిక ను నివేదించడం జరిగింది. సంతాపం తీర్మానం, ఆర్థిక నివేదిక ను కోశాధికారి బండారు గోవర్ధన్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గేర నరసింహ మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ సంఘం భాధ్యత లు హక్కులు రెండు నేత్రాలు గా పనిచేస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయులు పోరాట తత్వంను పెంచుకొని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కు తమ వంతు కృషి చేయాలని అన్నారు. కుటుంబ సంక్షేమనిధి కార్యక్రమం భారత దేశం చరిత్ర లో ఒక మహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు. మర్రిగూడ మండల ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 23 ఆగస్టు 2010 సంవత్సరం కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలి అని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు అందించాలని కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింపజేయాలని సమ్మె కాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. జిల్లా సాంస్కృతిక కార్యదర్శి గిరి యాదయ్య గారు ఉద్యమ గీతాలను ఆలపించి సభ కు హాజరు అయిన ఉపాధ్యాయులను ఉత్తేజపరిచారు .ప్రధాన కార్యదర్శి నివేదికపై చర్చల అనంతరం వివిధ తీర్మానాలను ఆమోదింపజేశారు. తదుపరి ఎన్నికల పరిశీలకులు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గేర నరసింహ ఎన్నికల కమిటీ అధికారి జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి సమక్షంలో నూతన మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా నాగవరం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గా పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గా సపావట్ వెంకట్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు గా టి. రత్నకుమారి, కోశాధికారి గా బండారు గోవర్ధన్ ఏక గ్రీవం గాఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు గేర నరసింహ నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. తదనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శ్రీమతి డి.మంజుల,టి. రత్నకుమారి, పి.స్వప్న మండల శాఖ ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్ మెమెంటో జ్ఞాపికల తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ మండల సర్వ సభ్య సమావేశం కు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. వెంకటేశం మండల ముఖ్య కార్యకర్తలు జి.వాసుదేవరావు, కె.పరంగి, ఇ.హనుమంతు, రజియుద్దీన్,ఈ.సరిత,జె. విజయ,డి.భవ్య శ్రీ,,బి. శ్రీనివాస్, ఆర్.రమేశ్ బాబు, ఎన్. వెంకటయ్య,ఆర్. సికిందర్, వై. జీవనసాగర్ గారు తదితరులు పాల్గొన్నారు.




# ఆధునాతన వైద్య సేవలను అందించాలి





సూర్యాపేట(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో బుధవారం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కందిమళ్ల ప్రజ్ఞారెడ్డి ఆధ్వర్యంలో నూతన భవనంలోకి మార్చిన ప్రజ్ఞహాస్పటల్ మెటర్నిటీ అండ్ లాప్రోస్కోపిక్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం ఆధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో హాస్పటల్ ను ప్రారంభిం చడం అభినంద నీయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను అందించి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ ప్రజ్ఞారెడ్డి మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు జనరల్, గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్, మెటర్నిటీ, ఫర్టిలిటీ విభాగంలో అధునాతన సౌకర్యాలతో వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా,డాక్టర్ రామ్మూర్తి యాదవ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కందిమళ్ళ శ్రీనివాసరెడ్డి, నాయకులు కుంట్ల ధర్మార్జున్, గుర్రం సత్యనారాయణరెడ్డి, భావ్ సింగ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఘంటా దయాకర్ రెడ్డి, డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మారం లింగారెడ్డి, ప్రకాష్ రెడ్డి, యాదా కిరణ్, హరి,నరేష్, బ్రహ్మానందరెడ్డి, సంతోష్, వనిల్ కుమార్, పచ్చిపాల వెంకన్న, చామకూరి శ్రీనివాస్, కిరణ్, సతీష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా యువ కార్మిక నాయకుడి జన్మదిన వేడుకలు

**ఖమ్మం (జనంసాక్షి) :**
ఖమ్మం నగర కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఆత్మీయులు, కార్మికులు, అనుచరులతో పాటుగా ముఖ్య అతిథులు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొత్త సీతారాములు, కార్పొరేటర్లు మిక్కిలినేని నరేంద్ర, రాపర్తి శరత్ , బాణాల లక్ష్మణ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వ్యాపారవేత్త పుల్లారావు, ఐఎన్టీయూసీ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్వంచ కృష్ణ, తలారి రాములు పమ్మి వెంకటేశ్వరరావు, రమణ పోతగానీ, ఉమారావు, సైదులు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**గుర్రంపోడు: నవంబర్ 26 (జనంసాక్షి)**
మత్స్యకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి తోట సొసైటీ చైర్మన్ వాకిటి ఈదయ్య ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి 100% సబ్సిడీతో చేప పిల్లలను చెరువులలో వదలడంతో.. కార్మికులకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందన్నారు. గత ప్రభుత్వం బీద,బడుగు, బలహీన వర్గాల ప్రజలను దోచుకున్నారని ఆరోపణ చేశారు. నాసి రకం చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్యకారులను మోసం చేయరాదని తెలిపారు. అదేవిదంగా గుర్రంపోడు మండలం జూనుతల గ్రామంలోని చేపల ఉత్పత్తి కేంద్రం పునః ప్రారంభించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గౌడుగు వెంకటయ్య, గుర్రం వెంకటయ్య, జనరల్ సెక్రెటరీ వాకిటి చక్రవర్తి, శివ, గుర్రం సత్తయ్య, గుర్రం శ్రీకాంత్, కాంగ్రెస్ యువ నాయకులు కంచర్ల జానారెడ్డి, బెజవాడ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**ఘట్టుప్పల్,నవంబర్ 26 (జనంసాక్షి)**
టిఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల మహా సభ బుధవారం సరస్వతి విద్యా మందిర్ ఘట్టుప్పల్ లో టి ఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రామకృష్ణ అధ్యక్షతన మండల మహా సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు నివేదిక ను నివేదించడం జరిగింది. టి ఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ సమాజంలో చేంజ్ మేకర్స్ గా పని చేయాలని అన్నారు. 23 ఆగస్టు 2010 సంవత్సరం కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. టెట్ పరీక్షలో అశాస్త్రీయం గా ఉన్న సిలబస్ ను మార్పు చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి నివేదికపై చర్చల అనంతరం వివిధ తీర్మానాలను ఆమోదింప జేశారు. తదుపరి ఎన్నికల పరిశీలకులు జిల్లా కార్యదర్శి గేర నర్సింహ ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి సమక్షంలో టి ఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల కమిటీ సభ్యులను (2025- 2026) విద్యా సంవత్సరం కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా దాచేపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా బూరుగు వెంకటేశ్వర్లు ఉపాధ్య క్షులుగా కె. శ్రీనివాసచార్యులు, మహిళా ఉపాధ్యక్షురాలుగా జి.లక్ష్మి కోశాధికారి గా మానుపాటి లింగయ్య, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి. పురుషోత్తంరాజు మండల కార్యదర్శి గా కె.లింగస్వామి, అకాడమిక్ కన్వీనర్ గా సి హెచ్.రాము, సాంస్కృ తిక కన్వీనర్ గా జె.పార్వతమ్మ ను ఏక గ్రీవం గాఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు గేర నర్సింహ నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నవంబర్ 30 వ తేదీన తిప్పర్తి మండల కేంద్రం లో జరిగే జిల్లా విస్తృత సమావేశంలను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలను, కరపత్రాలు ఆవిష్కరించారు.